సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
మంగళవారం । 16 । ఏప్రిల్ 2024 । పేజీలు : 8



## భద్రకాళి మాతకు లక్ష లిల్లీ పూలతో పుష్పార్చన



2లో



# ఆధిపత్యమే లక్ష్యం

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: లోక్ సభ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రధాన రాజకీయ పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. ప్రత్యర్థి పార్టీల్లోని సినియర్ నాయకులతో పాటు మండల, గ్రామ స్థాయి నేతలు, ప్రజా ప్రతినిధులకు ఎర చూపుతూ తమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తున్నాయి. వరంగల్ లోక్ సభ నియోజకవర్గంలో తలపడుతున్న బిజేపి, కాంగ్రెస్‌లు ఎన్నికల సమరంలో దూసుకుపోతున్నాయి. మొదటగా అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి సమావేశాలు నిర్వహించారు. తరువాత మండల స్థాయి వారీగా సమావేశాలు నిర్వహిస్తూ క్యాడర్‌ను ఎన్నికలకు సమాయత్తం చేస్తున్నారు. ఇదే సమయంలో ప్రత్యర్థి పార్టీలను బలహీన పరిచే లక్ష్యంగా నేతలను తమ వైపు తిప్పుకునే ప్రయత్నం చేస్తున్నారు. నాయకుల స్థాయి ని బట్టి వారికి ఆశ చూపుతున్నారనే వ్యాఖ్యలు వ్యక్తం అవుతున్నాయి. కొందరికి పదవుల మీద భరోసా ఇస్తున్నారు. అయితే అధికార కాంగ్రెస్ పార్టీ లోకి వెళ్లే వారిలో చాలా మంది కి స్థానిక సంస్థల ఎన్నికల్లో టిక్కెట్ భరోసా ఇవ్వాలని, అలాగే కాంట్రాక్ట్ పనులు ఇప్పించాలని కోరుతున్నట్లు పార్టీ నేతలే పేర్కొంటున్నారు మిగతా 2లో..

ఎత్తుకుపై ఎత్తులు

నేతలకు గాలం

చేరికలపై పార్టీల ఫోకస్

మండల స్థాయి నేతలతో మంతనాలు

రంజుగా మారిన రాజకీయం

## ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు

ఐజీ ఏవీ రంగనాథ్

2లో





## ఏసిబీకి చిక్కిన ఆర్టీసి డిపో మేనేజర్

2లో

## పోలీస్ స్టేషన్‌లో నాయకుడి డాన్స్

ఘటనపై ఎస్పీ విచారణ

హెడ్ కానిస్టేబుల్ సస్పెండ్

ఎస్ఐ విఆర్‌కు బదిలీ

2లో



## భద్రకాళి మాతకు లక్ష లిల్లీ పూలతో పుష్పార్చన



హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ : వరంగల్ మహా నగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవ స్థానంలో వసంత నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సోమవారం భద్రకాళి అమ్మ వారికి లక్ష లిల్లీ పూలతో పుష్పర్చన పూజ కార్యక్రమాలు అంగ రంగ వైభవంగా నిర్వహించారు. వసంత నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా సోమవారం ఉదయం అమ్మ వారికి సుప్రభాత సేవ, నిత్యాహ్నికం నిర్వహించి కల్పోక్త ప్రకారముగా నవరాత్ర ఉత్సవాంగ జపహోమార్చనాభిషేకములు నిర్వర్తించి అనంతరం అమ్మ వారికి లిల్లీ పూలతో లక్ష పుష్పార్చన పూజలు అం గ రంగ వైభవంగా నిర్వహించారు.

## ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు

### ఐజీ ఏవీ రంగనాథ్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: వడ్డీ వ్యాపారులు ప్రజలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మల్టీజోన్ -1 ఐజీ ఏవీ రంగనాథ్ హెచ్చరించారు. కొంత మంది వడ్డీ వ్యాపారులు అధిక వడ్డీలకు రుణాలు ఇచ్చి వేధింపులకు పాల్పడుతున్నట్టు తమ దృష్టికి వచ్చిందని తెలిపారు. డబ్బు చెల్లించని వారి నుంచి బలవంతంగా ఇల్లు, పొలాల పత్రాలను తీసుకుం టున్నట్టుగా ఫిర్యాదులు అందడంతో ఐజి రంగనాథ్ స్పందించారు .మల్టీజోన్-1 జిల్లాలు, పోలీస్ కమిషనరేట్ల పరిధిలో వడ్డీ వ్యాపారం, ఫైనాన్స్ వ్యాపారాలు నిర్వహిస్తున్న వ్యక్తులు, సంస్థల ప్రాంగణాలలో జిల్లాల ఎస్పీలు సోదాలు చేపట్టార ని తెలిపారు. దాడుల్లో వడ్డీ వ్యాపారుల ఇండ్లు, సంస్థల నుంచి పెద్ద మొత్తంలో నగదు బంగారం, విలువైన డాక్యుమెంట్లు, చెక్కులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారని పేర్కొన్నారు. వాటిని కోర్టుల్లో అందచేయడంతో పాటు డబ్బును ఇన్కమ్ టాక్స్ అధికారులకు అప్పగిస్తామని తెలిపారు. బాధితులకు న్యాయం చేయాలనే ఉద్దేశంతోనే 3 రోజులుగా దాడులు చేపట్టామని ఐజి రంగనాథ్ వెల్లడించారు.

## పోలీస్ స్టేషన్‌లో నాయకుడి డాన్స్

భూపాలపల్లి రూరల్ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ కు చెందిన ఓ రాజకీయ పార్టీ నేత పోలీస్ స్టేషన్లో డాన్స్ చేసిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవడంతో దీనిపై జిల్లా ఎస్పీ స్పందించారు. పోలీస్ స్టేషన్లో ఇన్చార్జిగా ఉండి విధి నిర్వహణలో అలసత్వం, వీధుల్లో నిర్లక్ష్యం వహించిన హెడ్ కానిస్టేబుల్ సోయం శ్రీనివాస్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. స్టేషన్ ఎస్హెచ్ఓ ప్రసాద్ ను మహాదేవపూర్ పిఎస్ నుండి వేకెన్సీ రిజర్వ్ కు బదిలీ చేశారు .ఈ ఘటనపై ఎస్పీ కిరణ్ ఖరే మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేయాల్సిన పోలీసులు తప్పు చేస్తే క్రమశిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించొద్దని, ప్రజల్లో పోలీసులు శాఖపై ప్రతిష్ట పెంచే విధంగా పనితీరు ఉండాలని ఎస్పి కిరణ్ ఖరే పేర్కొన్నారు.

## ఏసిబీకి చిక్కిన ఆర్టీసి డిపో మేనేజర్

ఎల్కతుర్తి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: లంచం తీసుకుంటుండగా హుజురాబాద్ డిపో మేనేజర్ శ్రీకాంత్‌ని సోమవారం ఏసిపి అధికారులు ఎల్కతుర్తి మండల పరిధిలో స్థానిక మన్విత హోటల్‌లో డబ్బులు తీసుకుంటుండగా పట్టుకున్నారు. హుజురాబాద్ డిపోకు చెందిన డ్రైవర్ తాడి కొండ రవీందర్‌కు డిపో మేనేజర్ శ్రీకాంత్ చార్జ్ మెమో ఇచ్చారు. చార్జి మెమో ఎత్తేయడానికి రూ. 30 వేలు డిమాండ్ చేశారు. 10 వేలు ఇచ్చినప్పటికి మిగితా డబ్బుల కోసం డిమాండ్ చేయగా వి సుగు చెంది డ్రైవర్ రవీందర్ ఏసిబీని ఆశ్రయించాడు. హుజురాబాద్ డిపో మేనేజర్ శ్రీకాంత్ సోమవారం 20 వేలు లంచం తీసుకుంటుండగా ఏసిబి డిఎస్పీ సాంబయ్య నేతృత్వంలో అధికారులు పట్టుకున్నారు.

# ఆధిక్యతే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి..

అదికాకుండా పట్టణాల్లో మున్సిపల్ కౌన్సిలర్లుగా పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్న నేతలు టిక్కెట్ కోసం మాట తీసుకుంటున్నారని ప్రచారం జరుగుతుంది. మండలాల్లో ఎంపిపి, జడ్పిటిసి పదవులతో పాటు ఎంపిటిసిలుగా , సర్పంచ్ లుగా పోటీ చేయడానికి సహకారం కోరుతున్నారు. బిజెపి లోకి కూడా వలసలు పెరిగాయి. వారిలో చాలా మంది రకరకాల కోరి కలు కోరుతున్నట్లు ప్రచారం జరుగుతుంది.

### చేరికలపై ఫోకస్....

లోక్ సభ ఎన్నికల్లో గెలవాలంటే అందరినీ అక్కువ చేర్చుకోవాలన్న ఉద్దేశంతో వారు కోరిన కోరికలను పార్టీలు తలూపుతున్నట్లు ప్రచారం జరుగుతుంది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేగా, బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులుగా వ్యవహరించిన ఆరూరి రమేష్ బీఆర్ఎస్ కు రాజీనామా చేసి బిజెపి లో చేరి వరంగల్ లోక్ సభ అభ్యర్థిగా బరిలో నిలిచారు. ఎంపిగా గెలవాలనే లక్ష్యంతో ప్రయత్నాలు ముమ్మరం చేశారు. తనను నమ్ముకున్న వారికి న్యాయం చేస్తానని ఆయన భరోసా ఇస్తున్నారు. వివిధ పార్టీల నేతల పై ఫోకస్ పెట్టి చేరికల పై దృష్టి సారిస్తున్నారు. ఇప్పటికే పలువురిని బిజేపి లోకి చేర్చుకున్నారు.

లోక్ సభ ఎన్నికలను దృష్టి లో పెట్టుకొని మరింత చేరికల పై దృష్టి పెట్టడంతో రాజకీయ జోష్ నెలకొంటుంది. ఇదిలా ఉండగా ఎన్నికల ను దృష్టి లో పెట్టుకున్న పార్టీలు క్యాడర్‌ను జాగృతం చేయడంతో పాటు చేరికలను ప్రోత్సహిస్తున్నట్లు ప్రచారం జరుగు తుంది. త్వరలోనే జనం బాట పట్ట నుంది. ఆయా రాజకీయ పార్టీలు ఒక వైపు ప్రత్యర్థి పార్టీల నేతలకు తాయిలాల ఎర చూపుతూ వారిని తమమ వైపు తిప్పుకునే ప్రయత్నాలు చేస్తుండగా మరో వైపు సభలు, సమావేశాలతో క్యాడర్ లో జోష్ నింపే ప్రయత్నం చేస్తూ జనం బాటపై దృష్టి సారించారు. దీంతో ప్రజలు ఎవరిని ఆశీర్వదిస్తారో చూడాలి మ రి .

## వరంగల్ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థి

# ఆరూరి రమేష్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి




**పరకాల నియోజకవర్గంలో 50 వేల మెజార్టీతో బిజెపి గెలుస్తుంది**

**పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే కాళీ ప్రసాద్**

**మోడీ పథకాలు ఎన్నికల కోసం పెట్టేది కాదు ప్రజల సంక్షేమం కోసం**

**కాంగ్రెస్ పార్టీకి ఓటు అడిగే హక్కు లేదు**

**డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్**

పరకాల ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పార్లమెంట్ ఎన్నికలలో బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని పరకాల కంటెస్టెంట్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పిలుపునిచ్చారు. సోమవారం పరకాల పట్టణంలో బూత్ విజయసంకల్ప యాత్రలో పాల్గొని బిజెపికి ఓటు వేయాలని ప్రచారం చేశారు. పరకాల పట్టణ బిజెపి అధ్యక్షుడు మార్త బిక్షపతి ఆధ్వర్యంలో బిజెపి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంటెస్టెడ్ ఎమ్మెల్యే డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళి ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశానికి ఒక మూల స్తంభంగా ఉన్న బిజెపి పార్టీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలంటే పరకాల నియోజకవర్గం 239 బూతులలో అధ్యక్షులు, కోఆర్డినేటర్స్, కార్యకర్తలు ప్రతి ఒక్కరి ఇంటికి వెళ్లి మోడీ పథకాలను ప్రజలకు వివరించాలని బిజెపి పార్టీ గెలిచిన తర్వాత ప్రజలకు ఎటువంటి సంక్షేమ పథకాలు అందిస్తామో ప్రతి ఒక్కరికి తెలిసే విధంగా ప్రచారం చేయాలని గుర్తు చేశారు. ప్రతి ఒక్కరు బిజెపికి ఓటు వేసి గెలిపిస్తామని భరోసా ఇస్తున్నారని తెలిపారు. నరేంద్ర మోడీ 140 కోట్ల ప్రజలే నా కుటుంబమని అనే వ్యక్తి అని నిక్కాన దేశభక్తుడని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీ ల పేరుతో ప్రజలు మోసం చేసిందని ఇప్పటివరకు రుణమాఫీ, రైతుబంధు, పెళ్లయిన జంటలకు తులం బంగారం, పది లక్షల ఆరోగ్యశ్రీ, ఆసరా పెన్షన్, గృహలక్ష్మి ఎన్నో చెప్పి ఒకటి కూడా అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని తెలిపా రు .కెసిఆర్ 10 సంవత్సరాలు చేసిన తప్పులను కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఒక నాలుగు నెలలోనే చేశాడని ఆగ్రహం వ్యక్తం చేశారు.పరకాలలో బిజెపి 50,000 మెజార్టీతో గెలుపొందడం ఖాయమని, బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ రెండు సార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవ చేసిన వ్యక్తి అని ఆయనను బిజెపి పార్టీ నుండి ఎంపీగా భారీ మెజార్టీతో గెలిపించి నరేంద్ర మోడీకి బహుమతిగా ఇవ్వాలని కోరారు.డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తును నిర్ణయించే వి ఎన్నికలని బిజెపి పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. నరేంద్ర మోడీ దేశ రక్షణతో పాటు ప్రజలందరి బాధ్యత తీసుకొని ఎన్నో బృహత్తర కార్యక్రమాలు చేశాడని అన్నారు. త్రిబుల్ తలక్ , ఆవాస్ యోజన, ఉజ్వల ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో సంక్షేమ పథకాలు మహిళలకు, భారత దేశ పౌరులకు అందించిన గొప్ప వ్యక్తి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓట్లు అడిగే హక్కే లేదని ఎద్దేవ్ చేశారు. ప్రజలందరూ ప్రధాని నరేంద్ర మోడీ గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్నారని అన్నారు. తప్పుడు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ఇప్పటివరకు హామీలు అమలు చేయకుండా ప్రజలను ఇంకా మోసం చేస్తుందని ఇలాంటి మోసం చేసే పార్టీలకు తగిన గుణపాఠం ప్రజలందరూ చెప్పాలని పిలుపునిచ్చారు. పరకాలలో బిజెపి పార్లమెంటు అభ్యర్థిని గెలిపించి నరేంద్ర మోడీకి కానుకగా అందివాలని పిలుపునిచ్చారు.

రాష్ట్ర నాయకులు దేవునూరి మేఘనాథ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు గాజుల నిరంజన్, కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు సంగ పురుషోత్తం, కోశాధికారి మంతెన సంతోష్, బూత్ అధ్యక్షులు వెల్దండి హేమంత్, మరాఠీ నర్సింగా రావు, ముత్యాల దేవేందర్, దామ సతీష్, బీరం రాజీ రెడ్డి, సాదు ప్రణయ్, పెండేల రామకృష్ణ, తడక విక్రం, చిదిరిక అశోక్, ఒంటేరు వీరేశ్, బొచ్చు సాంబమూర్తి, బొచ్చు శ్రీనివాస్, బొచ్చు నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రూప్- 1 పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు

# అధికారులు అన్ని ఏర్పాట్లు చేపట్టాలి



మహబూబాబాద్ ప్రతినిధి, ఏప్రిల్15, మేజర్ న్యూస్(సూర్య): టి.ఎస్.పి.ఎస్.సి ద్వారా జూన్ లో నిర్వహించే గ్రూప్ 1 పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అధికారులను ఆదేశించారు.సోమవారం ఐ.డి.ఓ.సి లోని మినీ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టొప్పో, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, సంబంధిత అధికారులతో కలిసి టి.ఎస్.పి.ఎస్.సి గ్రూప్ - 1 పరీక్షల నిర్వహణ ఏర్పాట్ల పై సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ శాఖల వారీగా గ్రూప్.1 పరీక్షలకు ఏర్పాట్లను చేపట్టాలని అన్ని మౌలిక సదుపాయాలను కలిగి ఉన్న ప్రామాణిక పరీక్షా కేంద్రాలను గుర్తించాలని, అధికారులు ప్రతీ సెంటర్ ను క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. పరీక్షా కేంద్రాలకు ఫ్లయింగ్ స్క్వాడ్ తహశీల్దార్ లేదా సమాన క్యాడర్ గా సీనియర్ జిల్లా అధికారులను డిపార్ట్మెంటల్ అధికారులుగా నియమించేందుకు రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రతి ప్రాంతీయ కేంద్రానికి స్ట్రాంగ్ రూమ్ల నిర్వహణ, పరీక్షా మెటీరియల్ యొక్క రవాణా/పంపిణీ లో పరీక్షా కేంద్రాల పరిసరాల్లో 144 సెక్షన్ ఉత్తర్వుల జారీ , పరీక్ష రోజున 3 కి.మీ.ల రెడియస్ లో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేసేందుకు చర్యలు, పరీక్షలకు హాజరు అయ్యే అభ్యర్థులకు బయోమెట్రిక్ హాజరుతో పరీక్షా హాలులోకి అనుమతించేందుకు హాల్లోకి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను తీసుకెళ్లకుండా నిరోధించడానికి పోలీసు శాఖ వారు పటిష్ట బందోబస్తు, భద్రతా చర్యలు ఏర్పాటు చేయాలని, ఆర్టీసీ శాఖ వారు పరీక్షా సెంటర్లకు పరీక్షల రోజున తగిన రవాణా ఏర్పాట్లను చేయాలని, ట్రాన్స్ కో అధికారులు పరీక్షా సమయంలో పరీక్షా కేంద్రాలలో నిరంతర



విద్యుత్ సరఫరాకు చర్యలు చేపట్టాలని, వైద్యాధికారులు అవసరమైన అత్యవసర వైద్య అవసరాలను అందించేందుకు తగిన ఏర్పాట్లు చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చెన్నయ్య, మహబూబాబాద్, తొర్రూరు ఆర్డేఓ లు అలివేలు, నరసింహారావు, సోషల్ వెల్ఫేర్ అధికారి శ్రీనివాస్, ఇంటర్మీడియేట్ అధికారి సత్యనారాయణ, ఆర్టీసి డిపో మేనేజర్ శివప్రసాద్, డి.ఈ.ఓ రామారావు, డి.ఎం.హెచ్.ఓ కళావతి బాయి, మహబూబాబాద్, తొర్రూరు ఎం.ఆర్.ఓ లు, పోస్టల్ అధికారులు, ఎలక్ట్రిసిటీ అధికారులు,పరీక్షల విభాగం సూపరింటెండెంట్ భద్రకాళీ, అనురాద, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాలి

### అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 15,మేజర్ న్యూస్(సూర్య):జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలం శివునిపల్లి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆయనవరి ధాన్యం తేమ శాతం కొలిచే పరికరంతో స్వయంగా పరీక్షించి తేమ శాతం చూశారు.మండలంలోని అన్ని కొనుగోలు కేంద్రాలలో ఈ రోజు నుండే కొనుగోళ్లు ప్రారంభం అయ్యేలా తగు ఏర్పాట్లు చేయాలని





అధికారులకు,సెంటర్ ఇంఛార్జీల సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యం తీసుకువచ్చే రైతులకు అన్ని మౌలిక వసతులు కల్పించాలన్నారు. అదేవిధంగా ఎప్పటికప్పుడు రైతుల వారీగా ధాన్యం తేమ శాతం పరిశీలన చేసి వెంటనే కొనుగోలు చేయాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసే ప్రక్రియలో ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు,ఆర్ ఐ అర్జున్, ఏపిఎం కుమారస్వామి,సీసీ ఇంచార్జ్ ఉమ,కమిటీ మెంబర్లు లావణ్య,రాధ, యాదలక్ష్మి,లింగమ్మ,ఉపేంద్ర, రైతులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబాన్ని పరామర్శించిన బారాస జిల్లా అధ్యక్షులు మాలోత్ కవితమ్మ



గూడూరు ఏప్రిల్ 15 మేజర్ న్యూస్( సూర్య): మండల కేంద్రంలోని బారాస పార్టీ కార్యకర్త బొంత రాములు కుమారుడు బొంత వెంకటేష్ మృతి చెందగా విషయం తెలిసిన వెంటనే బారస జిల్లాఅధ్యక్షులు మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు మాలోత్ కవితమ్మ సోమవారం రోజున బొంత వెంకటేష్ పార్థివదేహాన్ని సందర్శించి పులమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి వారికి మనోధర్యాన్ని కల్పించారు ఈ కార్యక్రమంలోగూడూరు టౌన్ బారాస పార్టీ అధ్యక్షులు నూకల సురేందర్ చిదురు వెంకన్న మండల సీనియర్ నాయకులు కటార్ సింగ్ కో ఆప్షన్ సభ్యులు ఎండి రహీం దేవేంద్ర చారి గారు కె వేణు మాధవ్ రెడ్డి ఎదునూరి వెంకన్న బోడ ఎల్లయ్య అశోక్ శ్రీనివాస్ అహ్మద్ లు పాల్గొన్నారు.

### శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు, వేం నరేందర్ రెడ్డిని ఆహ్వానించిన మహబూబాబాద్ ఎమ్మెల్యే



మహబూబాబాద్, రూరల్, ఏప్రిల్15,మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా భారీ ఎత్తున నిర్వహిస్తున్నటువంటి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అలాగే శ్రీరామ కళ్యాణ మహోత్సవ కమిటీ సభ్యులు ఆధ్వర్యం లో జరుపుతున్న సందర్భంగా ఈరోజు హైదరాబాదులోని ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి చాంబర్ కు వెళ్లి ఈ కళ్యాణోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రావాలని కోరిన మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ అలాగే కమిటీ సభ్యులు అలాగే మరికొంత మంది ముఖ్య నాయకులకు శ్రీరామ కళ్యాణ మహోత్సవ ఆహ్వానా కార్డును అందించారు ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ అలాగే శ్రీరామ కళ్యాణ మహోత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

### వెంకటాపురం మండలం ఏజెన్సీలో హై అలర్ట్



వెంకటాపురం నూగూరు ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య : మావోయిస్టులు సోమవారం 5 రాష్ట్రాల బందుకు పిలుపునివ్వడంతో మండలం ఏజెన్సీలో హై టెన్షన్ వాతావరణ నెలకొంది. ఇటీవల నూగూరు వెంకటాపురం సరిహద్దు కర్రిగుట్ట వద్ద ఎన్కౌంటర్ జరిగిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రతికార చర్య తీర్చుకుంటామని మావోయిస్టుల పేరుతో ఇటీవల లేఖ విడుదలైంది. ఇందులో భాగంగా పోలీసులు అప్రమత్తమయ్యారు. వెంకటాపురంలో అభివృద్ధి పనుల కోసం వినియోగించే వాహనాలను సోమవారం పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# ప్రజావాణి సమస్యలకు సత్వర పరిష్కారం చూపాలి



## జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

భూపాలపల్లి, టౌన్ ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ సూర్య:ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన సమస్యలకు అధిక ప్రాధాన్యతనిచ్చి సత్వర పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు.సోమవారం జయశంకర్ భూపాలపల్లి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజల సమస్యలకు సంబంధించిన 22 దరఖాస్తులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. ప్రజల నుండి అందిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత శాఖలకు కలెక్టర్ తెలిపారు.ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను ప్రాధాన్యతతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. శాఖల వారిగా పెండింగ్ లో ఉన్న సమస్యలకు అధిక ప్రాధాన్యతనీచ్చి పరిష్కరించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రజలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బొంత వెంకటేష్ అంత్యక్రియలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్



గూడూరు ఏప్రిల్ 15 మేజర్ న్యూస్ (సూర్య ): మండల కేంద్రంలోని భారత పార్టీ పార్టీ సీనియర్ నాయకులు బొంత రాములు కుమారుడు బొంత వెంకటేష్ మృతి చెందగా మాజీ శాసనసభ్యులు బానోత్ శంకర్ నాయక్ బొంత వెంకటేష్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి అంత్యక్రియలో పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం సంపత్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నూకల సురేందర్ యాదవ్,సీనియర్ నాయకులు వాంకుడోతు కటార్ సింగ్, సీనియర్ నాయకులు వల్లెప్ శ్రీనివాస్, సంపంగి రామ్ చందర్,కోఆప్షన్ సభ్యులు ఎండి రహీం, గూడూరు మండల టిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు బోడ ఎల్లయ్య, సీనియర్ నాయకులు సంపంగి రామన్న,వల్లెపు వరుణ్ నాగరాజ్,దామెర స్టాలిన్,ఏదునూరి వెంకన్న,టౌన్ యూత్ అధ్యక్షులు నూకల అశోక్, ఎం డి హైమద్, పాల్గొన్నారు.

## ఓటర్లు అందరూ ఉత్సాహంగా స్వీప్ రన్‌లో పాల్గొనాలి



మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మహబూబాబాద్ పట్టణంలోని పలు ప్రాంతాలలో ఓటర్ అవగాహన కు ఓటు నమోదు, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ఓటు వేయడం, ప్రజాహిత ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటును వేయడం, శత శాతం ఓటింగ్ సాధన ఎన్నికల ప్రక్రియలో భాగస్వామైనా ప్రతి అంశాన్ని ఓటరు కు అవగాహన చేయుటకు, ఓటు హక్కుని సద్వినియోగం చేసే దిశగా నిత్య అవగాహన కొరకు స్వీప్ రన్ ను మంగళవారం నాడు ఉదయం 6 గంటలకు మహబూబాబాద్ పట్టణంలో బస్ స్టాండ్ నుండిప్రారంభమగును. కావున ఓటర్లు అందరూ ఉత్సాహంగా పాల్గొని జయప్రదం చేయాలని స్వీప్ నోడల్ అధికారి మరియన్న సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.

## పత్తి నాయక్ తండాలో నర్సరీ షేడ్ నెట్ అపహరణ

### పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన పంచాయతీ కార్యదర్శి



చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): నర్సరీలోని మొక్కలు ఎండిపోకుండా కాపాడేందుకు వేసిన షేడ్ నెట్ ను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించుకుపోయిన సంఘటన మండలంలోని పత్తి నాయక్ తండ గ్రామంలో సోమవారం వెలుగులోకి వచ్చింది. వివరాల్లోకి వెళితే... గ్రామపంచాయతీ నర్సరీలో మొక్కలు ఎండకు ఎండిపోకుండా కాపాడేందుకు వేసిన షేడ్ నెట్ ను ఆదివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుకుపోయారన్నారు. సోమవారం ఉదయం వచ్చి చూసేసరికి షేడ్ నెట్ అపహరించుకుపోయినట్లుగా గుర్తించిన గ్రామపంచాయతీ కార్యదర్శి నిట్టు పోలీస్ స్టేషన్ లో సోమవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## పార్లమెంట్ ఎన్నికలలో బీసీలు అత్యధిక మెజార్టీతో బిజెపిని గెలిపించాలి



మహబూబాబాద్,టౌన్,ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ (సూర్య): మహబూబాబాద్ పట్టణంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయం లో ఓబీసీ మోర్చా జిల్లా కార్యవర్గ సమావేశం ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు పైండ్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరై అనంతరం వారు మాట్లాడుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో బీసీలు అత్యధిక మెజార్టీతో బిజెపి అభ్యర్థి సీతారాం నాయక్ గెలిపించి ప్రధాని గా మోడీని ముచ్చటగా మూడవసారి చేయాలని మోడీ తోనే అభివృద్ధి సాధ్యమని మోడీ దేశ ప్రజల అభివృద్ధి కోసం నిరంతరంగా విశేష కృషి చేస్తున్నారని అన్నారు. ఇంకా ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పరికిపండ్ల అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధసిరి మధు, జిల్లా ఉపాధ్యక్షులు సంపంగి జంపయ్య, కోటగిరి అశోక్, పూజారి రవి, మహబూబాబాద్ అసెంబ్లీ కన్వీనర్ గణేష్, మహబూబాబాద్ టౌన్ అధ్యక్షులు మనుకొండ యాకన్న, డోర్నకల్ టౌన్ అధ్యక్షులు రేడ్డమైన భద్రం, ఇనుగుర్తి మండల అధ్యక్షుడు తుమ్మనపల్లి పూర్ణాచారి, జిల్లా నియోజకవర్గ మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.



## గౌడ యూనిఫామ్ అధికారుల ఆర్థిక సహాయం

### మృతుడి కుటుంబానికి 51 వేల 116 రూపాయల అందజేత

చెన్నారావుపేట (సూర్య మేజర్ న్యూస్): వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలంలోని భోజేర్వు గ్రామంలో గత నెలలో తాటి చెట్టు మీద నుండి పడి మరణించిన దీకొండ నాగేశ్వరరావు కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర గౌడ యూనిఫామ్ (పోలీస్, ఎక్సయిజ్, ఫైర్, ట్రాన్స్ పోర్ట్ ) అధికారుల సంఘం ఆధ్వర్యంలో రూ.51 వేల 116 (యాభై ఒక్క వేయి ఒక వంద పదహారు రూపాయలు) దీకొండ నాగేశ్వరరావు భార్య దీకొండ శోభకు తెలంగాణ రాష్ట్ర గౌడ యూనిఫామ్ అధికారుల అసోసియేషన్ తరుపున ఇన్స్పెక్టర్స్ ఎన్. శోభన్ బాబు గౌడ్, జి. కార్తీక్ గౌడ్, ఆర్ఎస్సై జి. రంజిత్ కుమార్ గౌడ్, కె. రవి గౌడ్, కె.అరుణ్ కుమార్ గౌడ్ లు చెక్కు ద్వారా అందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు బి. యాదగిరి గౌడ్, డి. సమ్మయ్య గౌడ్ (వాస్తు ప్లానర్ ), సి హెచ్. రాజు గౌడ్ , అసిస్టెంట్ ప్రొఫెసర్ (ఉమ్మడి వరంగల్ జిల్లా గోపా ప్రెసిడెంట్) తదితరులు పాల్గొని బాధిత కుటుంబాన్ని ఓదార్చి ప్రభుత్వం నుండి రావాల్సిన ఆర్థిక సహాయం త్వరగా రావడానికి తమ వంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి ఆకస్మిక తనిఖీలు



వరంగల్ సూర్య ప్రతినిధి మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్( 15 )వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అయినటువంటి వర్ధన్నపేట రాయపర్తి ,పర్వతగిరి ,లలో పర్యవేక్షించి మాట్లాడుతూ జిల్లాలో ఎండ తీవ్రత క్రమంగా ఎక్కువ వేడి గాలులు వీచడం వలన పెరుగు తున్నదని, వడదెబ్బ తలగకుండా ప్రజలందరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలుపుతూ, ఎవరైనా సరే వడదెబ్బకు గురి అయినప్పుడు ముఖ్యంగా శరీర ఉష్ణోగ్రత తీవ్రంగా పెరగడం, తీవ్రమైన తలనొప్పి, నాలుక ఎండిపోవడం, శరీరంలో నీటి శాతం కోల్పోవడం, మూత్రము గాడ పసుపు రంగులో ఉండి మంట రావడం ,పాక్షికంగా లేదా పూర్తిగా అపస్మారక స్థితిలోకి వెళ్లి లక్షణాలు కనిపిస్తాయి.వడదెబ్బకు గురి అయిన వ్యక్తిని వెంటనే నీడ ఉన్న ప్రదేశానికి చేర్చి ,శరీరాన్ని చల్లని నీటిలో తడిపిన గుడ్డతో తూవాళ్ళని సూచించారు.అదేవిధంగా ఎండ దెబ్బ తలిగిన వారికి ఉప్పుతో కలిపిన మజ్జిగ, చల్ల కొబ్బరినీళ్లు, నిమ్మరసం, గ్లూకోజు ,ఓఆర్ఎస్ ద్రావణాన్ని త్రాగించి సత్వర చర్యల కొరకు 108 అత్యవసర సేవలను సంప్రదించి ప్రథమ చికిత్స చేసిన తర్వాత దగ్గరలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించాలని తెలిపినారు.వడదెబ్బ తలగకుండా ఎండ తీవ్రంగా ఉన్నప్పుడు బయట తిరగరాదని, పిల్లలు ఆటలు ఆడరాదని, తప్పని పరిస్థితిలో బయటికి వెళ్ళవలసి వస్తే గొడుగు గాని, టోపీ గాని ,తెల్ల రోమాలు గాని తప్పక ధరించాలని కోరినారు.నీరు ఇతర ద్రవపదార్థాలను ఎక్కువ తీసుకోవాలని తెలిపినారు.మత్తు పానీయాలు తీసుకోరాదని ముఖ్యంగా పిల్లలు, వృద్దులు అనారోగ్యంతో బాధపడేవారు వేసవి కాలంలో జాగ్రత్తగా ఉండాలని తెలిపినారు.ప్రతి ఆరోగ్య కేంద్రం, ఉపకేంద్రము, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ ఆసుపత్రుల్లో, గ్రామపంచాయతీలో, ఉచితంగా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో





కలవు.అవసరం ఉన్నవారు ఉపయోగించుకొని పైన తెలిపిన జాగ్రత్తలు పాటిస్తూ వడదెబ్బకు గురికాకుండా చూసుకోవాలని ప్రజలను కోరినారు .అంతేకాకుండా వేసవికాలంలో వచ్చే చర్మవ్యాధులకు దగ్గరలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో పరీక్షలు చేయించుకొని తగిన చికిత్సలు చేయించుకోవాలని కోరినారు.వడదెబ్బ కొరకు జిల్లావ్యాప్తంగా రెస్పాండ్ టీములను 14 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, ఏడు పట్టణ ఆరోగ్య కేంద్రాలలో, రెండు సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ,118 ఆరోగ్య ఉప కేంద్రాలలో ,రెస్పాండ్ టీమ్లను ఏర్పాటు చేయడము జరిగినదని తెలిపినారు, మండల్ లెవల్లో వైద్యాధికారి తో పాటు తహసిల్దార్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పర్యవేక్షిస్తారని రెవెన్యూ డివిజన్లో అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ సుధర్ సింగ్ ,డిప్యూటీ డీఎంహెచ్వోలు డాక్టర్ గోపాలరావు, డాక్టర్ ప్రకాష్ పర్యవేక్షించి ఎలాంటి ప్రాణ నష్టం జరగకుండా ప్రజలలో అవగాహన కల్పిస్తారని తెలిపినారు గర్భిణీ స్త్రీలకు అందించే సేవలు క్రమ పద్ధతిలో అందించి మాతా శిశు మరణాలు లేకుండా జాగ్రత్తలు పాటించాలని కోరినారు ప్రతి గర్భిణీ స్త్రీని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించేటట్లు చూడాలని సిబ్బందిని కోరినారు ఎవరైనా ప్రైవేట్ ఆస్పత్రుల వారు అనవసరమైన అబార్షన్ గాని సి సెక్షన్ ఆపరేషన్ గాని చేసినట్లయితే వారి పైన చర్యలు తీసుకుంటామని తెలిపినారు సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి సమయపాలన పాటించి సేవలందించాలని కోరినారు ఎవరైనా అతిక్రమిస్తే వారిపైన సిసిఏ రూల్స్ ప్రకారము చర్యలు తీసుకుంటామని తెలిపినారు



# బిఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభం తీసుకువస్తాం

స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 15,మేజర్ న్యూస్(సూర్య):బిఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను స్టేషన్ ఘనపూర్ మండలం పామునూర్ గ్రామానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకుడు కురుమ సంఘం జిల్లా నాయకుడు ఒగ్గు రాజు ఎర్రవెల్లిలోని ఫామ్ హౌజులో సోమవారం మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్బంగా ఒగ్గు రాజు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత గులాబి దళపతి కేసీఆర్ ఆదేశాల మేరకు మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య సూచనల ప్రకారం మండలంలో బిఆర్ ఎస్ పార్టీకి పూర్వవైభం తీసుకు రావడానికి క్షేత్ర స్థాయిలో కృషి చేస్తానని అన్నారు. అదేవిధంగా బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని అధిక మెజారిటితో గెలిపించుకుంటామని తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తలే బలం

### ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి



స్టేషన్ ఘనపూర్, ఏప్రిల్ 15,మేజర్ న్యూస్ (సూర్య): కాంగ్రెస్ పార్టీ జెండా మోసిన అసలైన కార్య కర్తలు వారు ఉన్నంత వరకు పార్టీనే నమ్ముకుని ఉంటారని కాం గ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు కుందూ రు వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మండలలోని చాగల్లు గ్రామంలో విలేకర్ల తో ఆయన మాట్లాడారు.130 ఏళ్ల చరిత్ర కలిగిన కాంగ్రెస్ పార్టీ సముద్రం లాంటిదని అందులోకి ఎంతో మంది నాయకులు వస్తుం టారు, పోతుంటారని లోకి వచ్చి వెళ్లిన వారి వల్ల పార్టీకి ఎటువంటి ఇబ్బందులు రావన్నారు.కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు పార్టీ బలోపేతానికి కృషి చేసే అనేక మంది కార్యకర్తలు ఉన్నారని తెలిపారు.కనుకనే ఇన్ని ఏళ్లుగా పార్టీ ముందుకు సాగుతుందని పేర్కొన్నారు.పార్టీలో పదవుల కోసం నాయకులు వచ్చి వెళ్తుంటారు కానీ కార్యకర్తలు తమ ప్రాణం ఉన్నంత వరకు పార్టీలోనే కొనసాగుతా రన్నారు. పదవులు రాలేదని కార్యకర్తలు అధైర్యపడవద్దని పార్టీకోసం మనం ఏమి చేస్తున్నామనే ఆలోచనతో ముందుకు సాగుతూ అధిష్టానం తీసుకునే నిర్ణయానికి కట్టుబడి ఉండాలన్నారు.గ్రామ గ్రామాన కరుడు గట్టిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉండడం వల్లనే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం సాధించిందని పేర్కొన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల్లో తమ పార్టీ రాష్ట్రంలో అధిక స్థానాలు గెలుచుకోవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# పశువులు ఆరోగ్యం పట్ల రైతులు జాగ్రత్తలు పాటించాలి

## మండల పశువైద్యాధికారిని డాక్టర్ శృతి

రాయపర్తి ఏప్రిల్ 15 (మేజర్ న్యూస్ సూర్య): పశువుల ఆరోగ్యం పట్ల రైతులు జాగ్రత్తలు పాటించాలని మండల పశువైద్యాధికారిని డాక్టర్ శృతి అన్నారు సోమవారం మండలంలోని కాట్రపల్లి గ్రామంలోని మండల పశువైద్యాధికారుల ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు ఈ కార్యక్రమంలో మండల పశువైద్యాధికారిని డాక్టర్ శృతి పాల్గొని పశువులకు గాలికుంటు నివారణ టీకాలను వేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు పశువుల ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలన్నారు ముఖ్యంగా వేసవిలో ఎండ తీవ్రత నుండి పశువులను కాపాడుకోవాలన్నారు పశువులకు ఏమైనా ఆరోగ్య సమస్యలు తలెత్తినట్లయితే వెంటనే పశువైద్యాధికారులను సంప్రదించి చికిత్స చేయించాలన్నారు ప్రభుత్వం అందిస్తున్న ఈ సదుపాయాలను ప్రతి ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవా లన్నారు ఈ కార్యక్రమంలో వెటర్నరీ అధికారులు రాము రమేష్ సుమన్ రైతులు తదితరులు పాల్గొన్నారు



## మండల ఇంచార్జ్లుగా సురేందర్ బాబు, వెంకన్న





మంగపేట, ఏప్రిల్ 15, సూర్య(మేజర్ న్యూస్):మహబూబాబాద్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల ఇంచార్జి లు గా సీనియర్ నాయకులు సురేందర్ బాబు, ఇర్సవడ్ల వెంకన్న ని నియమిస్తూ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో జిల్లా అధ్యక్షులు పైడకుల అశోక్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నేపథ్యంలో వారికి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.



## కాటా పూర్ పాఠశాల విద్యార్థులకు ఆట వస్తువుల పంపిణీ

తాడ్వాయి ఏప్రిల్ 15 మెజర్ న్యూస్ సూర్య: మండలంలోని కాటాపూర్ జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులకు రూరల్ డెవలప్మెంట్ ట్రస్ట్ భూపాలపల్లి ఆధ్వర్యంలో సోమవారం ఆట వస్తువులు పంపిణీ చేశారు.సుమారు 25 వేల రూపాయలు విలువ కలిగిన ఆట వస్తువులలో వాలీబాల్ కిట్,ఐరన్ పోల్స్, నెట్ ,స్కిప్పింగ్ రోప్స్,షాట్ పుట్,షటిల్ బ్యాట్స్ ,డిస్క్ త్రో,టేన్నికైట్ నెట్ పలు రకాల ఆట వస్తువులను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో రాణించాలని ఆటల యొక్క ప్రాముఖ్యతను వివరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కే లక్ష్మయ్య, శ్రీకాంత్ లతోపాటు పాఠశాల వ్యాయమ ఉపాధ్యాయుడు మదన్ మోహన్, ఉపాధ్యాయులు జాఫర్ ఆలీ, జవహర్ ,నరసింహులు తోపాటు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపికి గుణపాఠం తప్పదు

### కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్



తాడ్వాయి ఏప్రిల్ 15 మెజర్ న్యూస్ సూర్య : ప్రస్తుతం జరగబోయే పార్లమెంట్ లోక్ సభ ఎన్నికలలో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు బొల్లు రమేష్ కుమార్ ముదిరాజ్ అన్నారు.సోమవారం ఆయన మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం గద్దెను ఎక్కి 10 సంవత్సరాలు అయిందని ప్రజలకు ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేశారని ఎద్దేవా చేశారు.మోదీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు రుణమాఫీ చేస్తున్నదని చిన్న, సన్న కారు రైతులను పట్టించుకోవడంలేదని ఆరోపించారు.ఏ నాయకుడు అయిన ఎదురు ప్రశ్నిస్తే సిబిఐలతో దాడులు ప్రోత్సహిస్తూ భయభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆరోపించారు. ఓటర్లను మభ్యపెట్టి మరోసారి గద్దెను ఎక్కేందుకు ప్రయత్నిస్తున్నారని అన్నారు.ఇప్పటికైనా ఓటర్లు బిజెపి మోసపూరిత మాటలు నమ్మవద్దని ప్రస్తుతం జరగబోయే ఎన్నికలలో బిజెపికి తగిన గుణపాఠం చెప్పాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

## చౌక ధరల దుకాణాన్ని సందర్శించిన గ్రామ ప్రత్యేక అధికారి కోట కనకయ్య



కేసముద్రం, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్ (సూర్య): తాళ్ళపూసపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఫ్రీ ఫెయిర్ షాప్ (చౌక ధరల దుకాణాన్ని) గ్రామ ప్రత్యేక అధికారి కోట కనకయ్య సోమవారం సందర్శించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేక అధికారి కోట కనకయ్య మాట్లాడుతూ.. జిల్లా అధికారుల ఆదేశాలతో గ్రామంలో ఉన్న చౌక ధరల దుకాణంలో ఏ విధంగా పంపిణీ జరుగుతుందో పరిశీలించడం తోపాటు రికార్డులను తనిఖీ చేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కోలా దర్గయ్య పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ కార్యాలయంలో మెడికల్ అవేర్నెస్ కార్యక్రమం నిర్వహించినట్లు గ్రామ ప్రత్యేక అధికారి కనకయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో పీహెచ్సీ డాక్టర్ స్పందన, ఏఎన్ఎంలు,ఆశాలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

భీమదేవరపల్లి ఏప్రిల్ 15 (సూర్య మేజర్ న్యూస్): హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ, మొబైల్ మెడికేర్ యూనిట్ అద్వర్యం లో హనుమకొండ జిల్లా భీమదేవరాపెల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ గ్రామంలో వృద్దులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. రెడ్ క్రాస్ హనుమకొండ: ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, హనుమకొండ మొబైల్ మెడికేర్ యూనిట్ ఆధ్వర్యంలో సోమవారం హనుమకొండ జిల్లా భీమదేవరాపెల్లి మండలంలోని గట్లనర్సింగాపూర్ లో మండల కాంగ్రెస్ నాయకులు పూస కోయిల ప్రకాష్ ఆధ్వర్యంలో వృద్దులకు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. హనుమకొండ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ పి. విజయచందర్ రెడ్డి, వైస్ చైర్మన్ : పెద్ది వెంకట నారాయణ గౌడ్, కోశాధికారి : బొమ్మినేని పాపిరెడ్డి ల ఆదేశానుసారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా పాలకవర్గం మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం డిపార్ట్మెంట్ ఆఫ్ ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ డిసెబిలిటిస్, సీనియర్ సిటిజన్స్, భారత ప్రభుత్వ సహాకారంతో 60 సంవత్సరాలు పైబడిన వయో వృద్ధులకు ఇంటి వద్దనే సేవల నందించేందుకు హనుమకొండ రెడ్ క్రాస్ సంచార వైద్యశాల సేవలు అందిచడం జరుగు తుందని, ప్రతి నెల మీ గ్రామానికి వచ్చి క్యాంపు నిర్వహించి వృద్ధులకు బిపి. షుగర్ రక్త పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించటం జరుగుతుందని, ఇలాంటి వైద్య శిబిరాలను గ్రామాలలోని వృద్ధులంతా సద్వినియోగం చేసుకోవాలని పాలకవర్గం తెలిపారు. ఈ ఆరోగ్య శిబిరంలో రెడ్ క్రాస్ డాక్టర్లు : డా. టి. మదన్ మోహన్ రావు, డా.




మొహమ్మద్ తహర్ మసూద్, ఉప సర్పంచ్: మ్యకల వెంకన్న, రెడ్ క్రాస్ సిబ్బంది : గుల్లెపెల్లి శివకుమార్, అరువ గంగాధర్, రజాకర్, జక్కోజు నరసింహ చారి, పోశాలు, నాయకులు:పొన్నాల మురళీ, నేతుల మోహన్, గజ్జెల రమేష్, గొల్లిపెల్లి రవీందర్, పోగుల శ్రీకాంత్, చిటుకురి అనిల్, సిదిమల్ల వెంకటేష్, కోగోొడ సమ్మయ్య, బొల్లి సుమన్, రంగు మనిదీప్ గౌడ్, అంబాల రాజ్ కుమార్, బొల్లంపెల్లి రాజ్ కుమార్, పోల్నేని రాజయ్య, పామెర నారాయణరావు, గూళ్ళ పూర్ణ చందర్, కొమ్ముల రవీందర్, గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో 134 మందికి షుగర్, రక్త పరీక్షలు నిర్వహించి ఉచితముగా మందుల పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామస్తులు హన్మకొండ రెడ్ క్రాస్ సొసైటీ పాలకవర్గం కు కృతజ్ఞతలు తెలిపారు.

# అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలి



### ఎస్ఐ కనుకుల క్రాంతి కిరణ్

నెల్లికుదురుఏప్రిల్ 15మేజర్ న్యూస్(సూర్య) రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి ఆదర్శంకావాలని,డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర స్ఫూర్తిగా తీసుకొవాలని ఎస్సై కనుకుల క్రాంతి కిరణ్ అన్నారు. సోమవారంమండల కేంద్రంలోఅంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా స్థానిక పోలీస్ స్టేషన్లో సీనియర్ జర్నలిస్ట్,అంబేద్కర్ వాది బొడ్డు అశోక్ ఆధ్వర్యంలో'బత్తిని సాయి రవళి అన్వేష్ సహకారం తో డాక్టర్ అంబేద్కర్ ఎవరు?ఆయన చేశారు?' అనే పుస్తకాన్ని ఎస్సైక్రాంతి కిరణ్ చేతుల మీదుగా యువకులకు ఉచితంగా అందజేశారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ రాజ్యాంగాన్ని రచించడంలో ఎన్నో అవమానాలను వివక్షతను ఎదుర్కొన్న అంబేద్కర్ జీవితమే ప్రతి ఒక్కరికి ఆదర్శనీయమన్నారు. ప్రతి ఒక్కరూ చదువుతోనే విజయాలను సాధించవచ్చని తెలిపారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానవంతులుగా తయారు కావాలని కోరారు ప్రతి ఏటా కొంతమందికి విజ్ఞానాన్ని పెంచేందుకు జర్నలిస్టు బొడ్డు అశోక్ మహనీయుల పుస్తకాలను పంపిణీ చేయడం పట్ల అభినందించారు.

ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ నాగెల్లి శేఖర్,జర్నలిస్ట్లు హెచ్.మహేందర్,జీలుకర శ్రీధర్,చీకటి జగదీష్ గౌడ్,అంబేద్కర్ వాదులు జ్ఞానవంతులు బుద్ధి జీవులు దాసరి ప్రకాష్,మంద అశోక్, తూళ్ళ వెంకన్న, తూళ్ళ వివేక్, మంద రమేష్, బొడ్డు రమేష్, గడ్డమీది వేణు కుమార్, బొటమంచి యాకయ్య, సోమన్న,ఇమ్రాన్ ఖాన్, ముల్క నరేష్, తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంట్ ఎన్నికలలో నోడల్ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలి

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



వరంగల్ ప్రతినిధి మేజర్ న్యూస్ సూర్య ఏప్రిల్( 15 ): వరంగల్ జిల్లా పార్లమెంట్ ఎన్నికలలో జిల్లా నోడల్ అధికారులు నిబద్ధతతో విధులు నిర్వర్తించాలని జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు .సోమవారం జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి జిల్లా నోడల్ అధికారులతో ఎన్నికల ప్రవర్తన నియమావళి, అనుమతులు, ఎంసీఎంసి, ఫిర్యాదుల పరిష్కరణ, అక్రమ డబ్బు, నామినేషన్ల స్వీకరణకు ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, బ్యాలెట్ పేపర్ నిర్వహణ, ఎన్నికల సిబ్బంది నిర్వహణ తదితర అంశాలపై సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల ఏర్పాట్ల కు సంబంధించిన ప్రతి అంశంపై నోడల్ అధికారులు సంపూర్ణ



అవగాహన కలిగి ఉండాలన్నారు.ఈనెల 18వ తేదీ నుండి ఏప్రిల్ 25 వరకు వరంగల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ దృష్ట్యా కావలసిన ఏర్పాట్లను సమర్థంగా నిర్వహించుటకు అధికారులకు తగు సూచనలు చేశారు. జిల్లా నోడల్ అధికారులు సంబంధిత అంశాలపై ప్రతిరోజు నిర్ణీత నమూనాలో నివేదికలు సమర్పించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి శ్రీనివాస్, డి ఆర్ డి ఓ కౌసల్య దేవి, డిపిఓ కల్పన, జెడ్పి సీఈవో రామిరెడ్డి పశుసంవర్ధక శాఖ అధికారి బాలకృష్ణ, డి బి సి డి వో పుష్పలత, డి ఎస్ టి డి ఓ సౌజన్య, తదితర నోడల్ ఆఫీసర్లు కలెక్టరేట్ పరిపాల అధికారి శ్రీకాంత్ ఎన్నికల పర్యవేక్షకులు విశ్వ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు మేము సిద్ధం

## 19 తేదీ నాడు హనుమాన్ జంక్షన్‌లో సిద్ధం

## బిఆర్ఎస్ మండలం నాయకులు

ఖానాపూర్ ఏప్రిల్ 15,సూర్య న్యూస్ : గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఖానాపురం మండలం కు తీసుకువచ్చిన వందల కోట్ల అభివృద్ధి పనులను చేతకాక ఆపివేసి అగ్రిమెంట్ చేయకుండా అడ్డుకుంటున్న కాంగ్రెస్ నాయకులు చేతకానితనంపై ప్రతిపక్ష పార్టీగా బిఆర్ఎస్ పార్టీ తరపున మేము ప్రశ్నిస్తే వ్యక్తిగత విమర్శలకు దిగుతున్న కాంగ్రెస్ నాయకులపై నేడు ఖానాపురం ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అసలు బ్లాకులే తెలవని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అని చెప్పుకునే అధ్యక్షుడు అభివృద్ధి పనులపై చర్చ పెట్టకుండా వచ్చిరాని వాగుడు వాడితే కర్రు కాల్చి వాత పెడతామని హెచ్చరించారు. వ్యవసాయం నాకు తెలవదు అంటున్నావు కదా! ఏ రోజైనా నీవు పాకాల ఆయకట్టు కాలువల కింద తిరిగిన ముఖమా..? ఏనాడైనా రైతుతో మాట్లాడిన వ్యక్తివా నీవు..? ఒకసారి నీవంతటా నీవే ఆత్మ విమర్శ చేసుకోవాలని ఘాటుగా విమర్శించారు. ఖానాపురం మండలంలోని సొసైటీ మూడుసార్లు ఉత్తమ సొసైటీగా అవార్డు అందుకుని సొసైటీ పై లేనిపోని అవినీతి ఆరోపణలు చేస్తావా..?– కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో యూరియా కోసం రోడ్లు ఎక్కిన చరిత్ర నుండి లైన్లు లేకుండా ఎరువులు అందించిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీది.ఓడిసి ఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్ ఆధ్వర్యంలో ఖానాపురం మండల వ్యాప్తంగా ఎరువుల నిల్వల కోసం గోదాములు నిర్మించి,యూరియా కొరత లేకుండా ఏ ఒక్క రైతు ఎరువుల కోసం రోడ్డు మీద ఎక్కకుండా చేసిన చరిత్ర బిఆర్ఎస్ పార్టీదని తెలిపారు. మీ నాయకుడి లెక్క దొంగ పట్టాలు పెట్టి అధికారులను జైలుకు తరలించలేదు.వ్యవసాయం తెల్వదన్న నాకు పాకాల ఆయకట్టు కాలువ కింద ఏ బుర్ర కింద ఎంత మంది రైతులు ఉన్నారు వారిని అడుగు చెబుతారు వేములపల్లి ప్రకాష్ రావు అంటేఏంటో ఐనా ఎప్పుడైనా కాలువలమీద తిరిగిన ముఖమా..?రైతులను కలిసి ఆదుకున్న వ్యక్తివా..?ఖానాపురం మండల అభివృద్ధి నిధుల కోసం మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రత్యేకంగా తీసుకువచ్చిన జీవోలను తప్పు అంటున్న మీరు బహిరంగ చర్చకు సిద్ధం అన్న మీరు ప్రిపేర్ అయ్యి రండి.. ఏప్రిల్ 19 ఉదయం 9.00 గంటలకు హనుమాన్ సెంటర్, ఖానాపురం దగ్గర బహిరంగ చర్చతో మేము సిద్ధంగా ఉంటాం..మీరు అని ప్రశ్నిస్తున్నా..? మండల వ్యాప్తంగా ఉన్న మీ పార్టీ నాయకులకు కెనాల్ సిస్టం తెలుసా..?సిడిఎఫ్ నిధులు వస్తే పార్టీ కోసం అహర్నిశలు కష్టపడ్డ కార్యకర్తలకు ఇవ్వకుండా వచ్చిన నిధులను లీడర్లే కాజేసిన చరిత్ర మీది..– పాకాల ఆయకట్టు కాలువలు కింద 36 కిలోమీటర్ల మేర ఏ ఊర్లో కింద ఎంత మంది రైతులు ఉన్నారో స్పష్టంగా తెలిసిన వ్యక్తిని నేను ఆకట్ల మీద బహిరంగ చర్చ అయిన నేను సిద్ధం..!– నేను ఎంపీటీసీగా గెలిచి మాజీ ఎమ్మెల్యే పెద్ది దయతో ఎంపీపీగా ఎన్నికై నిధులు లేకపోయినా



మాజీ మంత్రి ఎర్రబెల్లి కృషితో 80 లక్షలు రాగంపేట గ్రామానికి, కొత్తూరు గ్రామానికి 40 లక్షలు, రంగాపురం గ్రామానికి 30 లక్షల సీసీ రోడ్లు తీసుకువచ్చి గ్రామ అభివృద్ధికి సహకరించిన వ్యక్తిని నేను.. అది నా చరిత్ర.. మూడు గ్రామాల్లో ప్రైమరీ పాఠశాల అభివృద్ధి కోసం దాదాపు కోటి రూపాయల నదులు తీసుకువచ్చి విద్యాభివృద్ధి కోసం కృషిచేసినా.. ఇట్టి అభివృద్ధిపై మ్యాప్ తో సహా నేను వస్తా.. బహిరంగ చర్చకు నీవు వచ్చే దమ్ము ఉందా..నీ స్థాయి ఏంటో మండల ప్రజలకు తెలుసు పాకాల అపర భగీరథుడు మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ని విమర్శించే అర్హత నీకు ఉందా ఒక్కసారి నీ గతాన్ని గుర్తు చేసుకోవాలని విమర్శించారు. 420 జీవోలు అంటున్నావ్ కదా ఈరోజు పాకాల రైతాంగానికి మీ నాయకుడు దొంతి మాధవరెడ్డి ఎక్కడినుండి నీళ్లు తీసుకవచ్చి పాకాల ఆయకట్టు కింద సాగు ప్రకటించాడు.. మాజీ ఎమ్మెల్యే పెద్ది కృషితో రామప్ప నుండి గోదావరి జలాలు తీసుకువచ్చి పాకాల సరస్సులో నీళ్లు పోయిస్తే వాటిని కూడా ఇవ్వక చేతగాని మీరు సంగౌ కాలువ పారకాన్ని ఎత్తి వేసేటందుకు ప్రయత్నిస్తే రైతులు అడ్డగించి మిమ్మల్ని తంతారని భయపడి పారిపోయిన మీది బిఆర్ఎస్ పార్టీని విమర్శించే స్థాయా అని విమర్శించారు. తండా ప్రజల సౌకర్యార్థం ప్రజా రవాణా సౌకర్యాన్ని సులభతరం కోసం రోడ్ల కోసం ప్రత్యేక జీవోలు తీసుకొచ్చి కంకర పోసిన రోడ్లకు అగ్రిమెంట్లు చేయకుండా పనులకు అడ్డుపడుతుంది వాస్తవం కాదా..? మహిళా సంఘాల భవనాల కోసం పెద్ద గ్రామాలకు 25 లక్షల రూపాయలు,చిన్న గ్రామాలకు 15 లక్షల రూపాయలు తీసుకువస్తే మీరు వాటిని ఆపి 5లక్షల రూపాయలతో వర్కులు చేయడం ఏంటని విమర్శించారు.కాంగ్రెస్ హయాంలో కమిషన్ల కోసం కక్కుర్తి పడ్డ చరిత్ర మీది అది మండల ప్రజలకు స్పష్టంగా తెలుసు.పార్టీ లేదన్నప్పుడే మండలంలో 4 ఎంపీటీసీలు గెలిపించిన చరిత్ర నాది. మీ పార్టీ అధికారం కోల్పోయాక ప్రజాక్షేత్రంలో నిలపడకుండా తోకముడిచిన వ్యక్తివి నీవు..? అమాయక కార్యకర్తలను అన్యాయం చేసి వారిని ఎన్నికల పోటీలో నిలిపి. పురుగుల మందు పేరుమీద కోట్ల రూపాయలు సంపాదించిన చరిత్ర నీది.. విమర్శ చేసేటప్పుడు నీ స్థాయి హద్దు ఏంటో తెలుసుకొని మాట్లాడు గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి కోసం తీసుకువచ్చిన జీవోలను పరిశీలించి అభివృద్ధి వేగం పెంచాలని ఎమ్మెల్యే మాధవరెడ్డిని ప్రశ్నిస్తే వాటిపై చర్చ చేయకుండా సొల్లువాగుడు వాగి దిగజారకు బహిరంగ చర్చకు సిద్ధం.. ఏప్రిల్ 19 నాటికి ప్రిపేర్ అయ్యి రండి హనుమాన్ దేవుడు సాక్షిగా జీవో పత్రాలతో మేము చర్చకు సిద్ధం. పత్రికా ముఖంగా మీకు సవాల్ విసిరుతున్నాం వాన కాలం సాగులో బస్తాపూర్ 70 కేజీలకు బదులు 73 కేజీలు పెట్టి అడ్డంగా తిని సంపాదించిన వ్యక్తివి నీవు.పెద్ది తీసుకవచ్చిన పాకాల-రామప్ప ప్రాజెక్టు పైపులైన్ ద్వారా మీ ప్రస్తుత మంత్రి సీతక్క ప్రాజెక్టును ఆపిన 1.5 టీఎంసి నీళ్లు పోయిస్తే ఇలాంటివి అడ్డంకులు లేకుండా మీరు పోయించిన నీటి శాతం ఎంత..? అయినా మీపై నమ్మకం లేక రైతులు సగం క్రాఫ్ హాలిడే ప్రకటించారు ఈదైనా మీకు సోయుఉందా అని నేను విమర్శిస్తున్నా. ప్యాకేజీ తీసుకొని టిఆర్ఎస్ పార్టీలో చేరిన అన్న నీవు మీ నాయకుడు మాధవరెడ్డి ఇండిపెండెంట్ గా గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరితే ఎంత ఇచ్చారు.. తెలియజేయాలి..? ప్రస్తుతం మీ పక్కనే కూర్చున్న లీడర్లు నావెంటే ఆనాడు బి.ఆర్.ఎస్ పార్టీలో చేరారు.వారిని అడుగు ఎంత ప్యాకేజీ తీసుకున్నారో..నేడు మీరు ఎంత పెట్టి కొన్నారో ప్రజలకు తెలియపరచాలని డిమాండ్ చేశారు. మీ పార్టీ అధికారం కోల్పోయాక అమాయక కార్యకర్తలను ఉసుగొల్పి నీవు నా మీద పోటీ చేయకుండా నా దగ్గర తీసుకున్న ప్యాకేజ్ ఎంత..?– మీ లీడర్ల వద్ద ఉన్న రేషన్ డీలర్లను నీ పార్టీలో ఉన్న సామాన్య కార్యకర్తలకు ఇవ్వకుండా వాటితో అక్రమంగా సంపాదిస్తున్న మీరు మాపై విమర్శలు చేస్తారా..?మండల రాజకీయాల్లో అత్యధిక ప్రజాదరణ ఉన్న పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని ఏదో జనంలో మార్పు వచ్చి మీకు అధికారం కట్టబెట్టారు తప్ప.. మీ దగ్గర ఎలాంటి మ్యాటర్ లేదని వారికి తెలుసని స్పష్టం చేశారు.నీవు గ్రామానికి బతుకుదెరువు కోసం వచ్చినప్పుడు నీ ఆస్తి ఎంత? ఇప్పుడు నువ్వు రైతులను మోసగించి సంపాదించిన ఆస్తి ఎంత ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకొని మాట్లాడాలని వచ్చిరాని ఆరోపణలు చేస్తే ఖబర్దార్ అంటూ ప్రశ్నించారు. ఒడిసిమస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్ మాట్లాడుతూ.బీటీ,సీసీ రోడ్ల రద్దు పై పార్టీ నిర్ణయం మేరకు నిరసన తెలిపి ప్రజలకు మద్దతుగా నిలిపితే అభివృద్ధి ఆకాంక్షించాల్సిన మీరు వాటిపై సమాధానం చెప్పకుండా వ్యక్తిగత విమర్శలు దిగడం మానుకోవాలని హితవు పలికారు. మీరన్నట్టు ఏ దొంగ జీవో ప్రకారం తోకల సరస్సులో 330 కోట్ల రూపాయలతో 24 ఫీట్లు నీళ్లు ఉన్నాయి చెప్పాలి. 10 సంవత్సరాలలో అభివృద్ధి ఆశే తప్ప సంపాదన లేకుండా పనిచేసిన చరిత్రమాదని గుర్తు చేశారు. మీరన్నట్టు సొసైటీలో గోనెసంచుల గోల్మాల్ అని వచ్చిరాని పసలేని ఆరోపణలు మానుకోవాలని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య పార్టీ క్లస్టర్ బాధ్యులు మౌలానా రామ సహాయం ఉపేందర్ రెడ్డి,వల్లెపు శ్రీను,జేరిపోతుల వెంకటేశ్వర్లు, గుడిపూడి నాగేశ్వరరావు, మచ్చిక అశోక్,వేల్పుల లింగయ్య,గుగులోతు అశోక్,రాజు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.




## చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయం

### పరకాల ఎంపిడిఓ పెద్ది అంజనేయులు

పరకాల, ఏప్రిల్ 15, సూర్య న్యూస్: వేసవిలో మంచి నీటి చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని పరకాల మండల పరిషత్ అభివృద్ధి అధికారి పెద్ది అంజనేయులు అన్నారు. సోమవారం పరకాల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ గా పని చేస్తున్న ప్రియాంక ఆమె తండ్రి జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఎంపిడిఓ పెద్ది అంజనేయులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ పెద్ది అంజనేయులు మాట్లాడారు. కార్యక్రమంలో నడికూడ ఎంపిడిఓ శ్రీనివాస్, మండల పంచాయతీ అధికారి ఇమ్మడి భాస్కర్ , కార్యాలయ పర్యవేక్షకులు శైలజ, ఏపిఓ ఇందిర , టెక్నికల్ అసిస్టెంట్ సుమలత , కార్యాలయ సిబ్బంది , ఈజిఎస్ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## 20 నుండి పరకాలలో హెచ్సిఏ ఆధ్వర్యంలో క్రికెట్ క్యాంప్

### 18 లోపు పేర్లు నమోదుకు అవకాశం

### అభినవ్ వినయ్ కుమార్

పరకాల, ఏప్రిల్ 15, సూర్య న్యూస్: ఈనెల 20 నుండి మే 20 వరకు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరకాలలో ఉచిత సమ్మర్ క్రికెట్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు సెక్రటరి అభినవ్ వినయ్ కమార్ తెలిపారు. రాష్ట్రంలో ఎంపిక చేసిన 28 సెంటర్‌లో నిర్వహస్తున్న ఉచిత సమ్మర్ క్రికెట్ క్యాంప్‌లో భాగంగా ఉమ్మడి వరంగల్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పరకాలలో క్రికెట్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బాల, బాలికల విభాగాల్లో అండర్ 14, అండర్ 16, అండర్ 19 , అండర్ 23 విభాగాల్లో క్రీడాకారులు విధిగా వెబ్ సైట్ లో తమ పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. https://www.Hycricket.org వెబ్ సైట్‌లో రిజిస్టర్ అయిన క్రీడాకారులు మాత్రమే క్యాంప్‌లో పాల్గొన వచ్చునని తెలిపారు. ఈనెల 18న నమోదు చేసుకున్న వారు 20 నుండి మొదలయ్యే క్యాంప్‌కి హాజరుకావాల్సి ఉంటుందని పేర్కొన్నారు. క్యాంప్‌లో 30 రోజులు పాల్గొన్న ఉత్తమ ప్రతిభ చూపిన క్రీడాకారులు, మే నెల చివర్‌లో హైదరాబాద్ లోని రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో నిర్వహించే రాష్ట్ర క్రికెట్ అకాడమీ పోటీల కు అర్హత సాధిస్తారని ఉచితంగా నిర్వహించే క్రికెట్ క్యాంప్ ఈనెల 18 లోగా నమోదు చేసుకొని క్యాంప్ లో పాల్గొనాలని సెక్రటరి అభినవ్ వినయ్ కుమార్ తెలిపారు.

## అశోక్ నగర్‌లో బొడ్రాయి పండగా ప్రారంభం



ఖానాపూర్ ఏప్రిల్ 15, సూర్య న్యూస్ : ఖానాపూర్ మండలంలోని అశోక్ నగర్ గ్రామంలో గ్రామబొడ్రాయి ఉత్సవ కమిటి ఆధ్వర్యంలో బొడ్రాయి ప్రతిష్టమన మహోత్సవం కార్యక్రమం పూజ శంకుస్థాపన. అంగరంగ వైభవంగా నిర్వహించాము పునాది తీసి పూజా పనులు ప్రారంబించాము. 24 తేదీ నాడు బుధవారం రోజు గ్రామ తొరణాలు వినాయక పూజ ఆడబిడ్డల చేత బిందెలతో విగ్రహాలకు నీళ్ల పోయుట వేదశాల, 25 తేదీ నాడు వినాయక పూజ వేద పారాయణం 26,బొడ్రాయి ప్రతిష్టాన పూర్తి గ్రామ దేవత ప్రతిష్టాపనకు వేద పండితుల ఆధ్వర్యంలో భక్తి శ్రద్దలతో శంఖుస్థాపన భూమి పూజ చేసి నూతన బొడ్రాయి పనులు ప్రారంభం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉత్సవ కమిటీ, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు

# అధికారులు సమన్వయంతో పని చేయాలి




### ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలి

### ఓటర్ల ను చైతన్య వంతం చేసేలా సామాజిక మాధ్యమాలలో ప్రచారం చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

హనుమకొండ సూర్య ప్రతినిధి, ఏప్రిల్ 15, మేజర్ న్యూస్: మే 13వ తేదిన జరగనున్న లోక్ సభ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేం దుకు నోడల్ అధికారులు సమన్వయంతో చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశపు హాల్‌లో జిల్లా ఎన్నికల నోడల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. వివిధ శాఖల నోడల్ అధికారులతో ఈవీఎంలు, ఎలక్టోరల్ రోల్ , పోలింగ్ సిబ్బంది , ఎన్నికల నిర్వహణకు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు, పోలీస్ భద్రత, ఎన్నికల కోడ్ అమలు తేది నుండి ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకున్నారు, కేసుల నమోదు వి వరాలు , ఏఏ ప్రాంతాల్లో సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు , ఎఫ్ఎస్టీ, ఎస్ఎస్టీ , ఎంసీపి , మెటీరియల్ మేనేజ్మెంట్ , రవాణా , ఐటీ, స్వీప్ ఆధ్వర్యంలో చేపట్టిన, చేపట్ట నున్న కార్యక్రమాలు, ఎన్నికల వ్యయ పరిశీల, సీ విజల్ కు వచ్చిన ఫిర్యాదులు, పెయిడ్ న్యూస్, పోస్టల్ బ్యాలెట్ , హోమ్ ఓటింగ్ వివరాలు, కమ్యూనికేషన్స్ తదితర విభాగాల నోడల్ అధికారులతో వివరాలను అడిగి తెలుసుకుని వాటి పై చర్చించారు. తదుపరి కార్యచరణ కు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ సమావేశంలో నోడల్ అధికారులకు పలు సూచ నలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఎన్నికలలో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో ఓటరు అవ గాహన, చైతన్య కార్యక్రమాల వి రివిగా చేపట్టాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల కంటే లోక్ సభ ఎన్నికల్లో జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఓటర్లను చైతన్యవంతం చేసేలా సామాజిక మాధ్యమాలలో కూడా ప్రచారాన్ని సాగించాలన్నారు. అధికారులు సమన్వయంతో పని చేసి ఎన్నికలను విజయ వంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా ఆయా నోడల్ అధికారులు చర్యలు చేప ట్టాలన్నారు.ఎన్నికల సంఘం నియమ నిబంధనలకుమేరకు సమర్థవంతంగా ఎన్నికలను నిర్వహిం చేందుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి మహమ్మద్ అబ్దుల్ బారి, ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, హనుమకొండ, పరకాల ఆర్డిఓలు వెంకటేష్, డాక్టర్ కె. నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులు కనీస మద్దతు ధరకు ధాన్యాన్ని విక్రయించాలి

### అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

మలహార్ రావ్, ఏప్రిల్15 మేజర్ న్యూస్ సూర్య: యాసంగి ధాన్యం కనీస మద్దతు ధరకు విక్రయించాలని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు రైతులకు సూచించారు. సోమవారం తాడిచర్ల మండలంలోని వల్లెం కుంట, మల్లారం గ్రామాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఊఅఖ నిబంధనలకు అనుగుణంగా కొనుగోలు చేయాలని కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. రైతులు కనీస మద్దతు ధర కంటే తక్కువ ధరకు దాన్యం విక్రయించొద్దని సూచించారు.రైతులు పండించిన పంటకు మద్దతు ధర కల్పించేందుకు జిల్లా వ్యాప్తంగా 189 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఏ గ్రేడ్ రకం ధాన్యానికి 2203 రూపాయలు, బి గ్రేడ్ రకానికి 2183 రూపాయలు మద్దతు ధర కల్పించినట్లు తెలిపారు. నిర్ణయించిన కనీస మద్దుతు దరకంటే తక్కువకు దళారులు ఎవరైనా కొలుగోలు చేస్తే పోలీస్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ధాన్యం విక్రయాలపై సలహాలు, సూచనలు కొరకు పౌర సరఫరాల శాఖ కార్యాలయంలో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామని, రైతులు ఫోన్ ద్వారా సందేహాలను నివృత్తి చేసుకోవచ్చునని, ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 7 గంటలకు వరకు కంట్రోల్ రూము కు కాల్ చేయడానికి అవకాశం ఉన్నట్లు ఆయన పేర్కొన్నారు. కొనుగొలులో ఉన్న ఇబ్బందులను, మార్కెట్ ధరను దృష్టిలో ఉంచుకుని రైతులు ఒకేసారి మూకుమ్మడిగా ధాన్యాన్ని మార్కెట్ తీసుకురాకుండా దశల వారిగా తీసుకురావాలని రైతులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం విక్రయాలకు వచ్చునపుడు వ్యవసాయ అధికారులు జారీ చేసిన ధ్రువీకరణ పత్రం, బ్యాంక్ పాసు పుస్తకం మొదటి రెండు పేజీలు, ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం జిరాక్స్ పత్రాలను వెంట తెచ్చుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.

